తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
గురువారం
16 అక్టోబర్ 2025
పేజీలు : 8



# నేరాల నియంత్రణకు సమన్వయం..

○ ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి..

○ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..



10లో

## ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

“ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025” లో కీలకోపన్యాసం చేయాలని ఆహ్వానం



**మంథని, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. “ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025” లో కీలకోపన్యాసం చేయాలని మంత్రి శ్రీధర్ బాబును ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఆహ్వానించారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ‘ఆసియా-పసిఫిక్’ ప్రాంతంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పరిగణించే సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు కీలకోపన్యాసం చేయనున్నారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రిగా శ్రీధర్ బాబు ఘనతను దక్కించుకున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియా లోని మెల్ బోర్న్ లో ఈ సదస్సును నిర్వహించనున్నారు. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై, లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ అనుకూలతలు, అవకాశాలపై సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు కీలక ప్రసంగం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ కు కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అరుదైన అవకాశం మంత్రి శ్రీధర్ బాబుకు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## నగర అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి..

✧ రామగుండం నగరంలో ఎమ్మెల్యేతో కలిసి విస్తృతంగా పర్యటించిన కలెక్టర్ కోయ శ్రీహర్ష..





## రాజన్న ఆలయ అభివృద్ధి పనుల్లో రాతి కట్టడాలే నిర్మించాలి

✧ బీఆర్ఎస్ పట్టణ శాఖ వినతి

**వేములవాడ(జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఆలయ చరిత్ర, భక్తుల మనోభావాలకు భంగం కలిగించకుండా రాతి కట్టడాలను మాత్రమే నిర్మించాలని బీఆర్ఎస్ పట్టణ శాఖ డిమాండ్ చేసింది. చారిత్రక కట్టడాలకు నిలయమైన రాజన్న ఆలయ ప్రాంగణంలో సిమెంటు, కాంక్రీటు కట్టడాలు నిర్మించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పట్టణ శాఖ బుధవారం ప్రిన్సిపాల్ సెక్రెటరీ శైలజ రామయ్య కి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం బీఆర్ఎస్ నాయకులు మీడియాతో మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలో కృష్ణ శిలలు, నల్ల రాతి కట్టడాలతోనే ఉండాలని స్పష్టం చేశారు. ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఆలయంలో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొని, భక్తి భావం పెంపొందుతుందని అభిప్రాయపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ ఇటీవల మీడియాలో మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లను సిమెంటు, కాంక్రీటుతో కూడిన కట్టడాలుగా నిర్మిస్తామని ప్రకటించడం పట్ల వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. సిమెంటు, కాంక్రీటు వాడటం వల్ల ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర దెబ్బతినడమే కాకుండా, భక్తుల మనోభావాలను దెబ్బతీసినవారు అవుతారని హెచ్చరించారు. ?ఆలయంలో రాతి కట్టడాలు మాత్రమే నిర్మించాలని బీఆర్ఎస్ పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణించాలి: మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ అన్నారు. బుధవారం జూనియర్ కళాశాల మైదానంలో బ్లాక్ స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా రెండు రోజులపాటు జరిగే పోటీలను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ మాట్లాడుతూ యువత మత్తుపదార్థాలకు బానిస కావద్దని చెడు వ్యసనాలను విడనారాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. మేరా యువభారత్ క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకొని విజయం వైపు పరుగులెత్తాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, అమిరిశెట్టి తిరుపతి పాల్గొన్నారు.



## జనం సాక్షి ఎఫెక్ట్

ప్రభుత్వ దావకానకు దారికి మరమ్మతులు

**గంభీరావుపేట అక్టోబర్ 15(జనంసాక్షి)** నిన్నటి రోజు జనం సాక్షి వార్తకు స్పందన లభించింది,, గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దావకానకు దారి మీద బురదతో ప్రజలు అవస్థ పడుతున్న వార్తకు గ్రామ పంచాయతీ సిబ్బంది తో బుధవారం రోజు మరమ్మతులు చేపట్టారు, దీనికి గాని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.





రాజేషుని రాజ్ కుమార్, బోడ వెంకటేష్ సచిన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్పిటల్ వెళ్లాలంటే..అంతే సంగతులు

గంభీరావుపేట అక్టోబర్ 14( జనం సాక్షి):ప్రభుత్వం హాస్పిటల్ కు వెళ్లాలంటే అంతే సంగ తులు... దారి పూర్తిగా గుంతలుగా ఏర్పడి, బురదతో ఉండడంతో నడవలేని పరిస్థితి ఉన్నది , ముందుకు నడవాలంటే జారి పడాల్సిందే,,, అంటూ వివరాల్లోకి వెళ్తే గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు దారి పూర్తిగా బురదతో ఉండడంతో నడవడానికి ఇబ్బందికరంగా మారిందంటూ, పక్కన ఉన్నటువంటి అలుమగలు చెరువు పూర్తిస్థాయి నీటిమట్టంతో ఉండడంతో ఆ నీరు కట్ట పక్కన ఉన్నటువంటి సీసీ రోడ్డుపై నీరు వస్తుందని దానివల్ల రోడ్డు పూర్తిగా బురదతో ఉండడంతో, అందులో నీరు ఊరడం వల్ల దోమలు ఎక్కువై మలేరియా,, వంటి వ్యాధులు వస్తున్నాయని, దీని పట్టించుకునే,, నాధుడే లేదంటూ,, ప్రభుత్వ ఆసుపత్రికి నడిచి వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారింది, దీన్ని నీరు రాకుండా రోడ్డు పక్కనకందకం తీసి నీరు ప్రవహించకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు,

జనంసాక్షి
15 Oct 2025 - Page 3
https://epaper.janamsakshi.org/clip/406934

## మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ముత్తారం అక్టోబర్ 15(జనంసాక్షి)**ముత్తారం మండలం లక్కారం గ్రామంలో మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి.బుధవారం రోజున గ్రామ మున్నూరుకాపు కులస్తుల సమక్షంలో ఎన్నికల గురించి చర్చలు జరిపారు .అనంతరం కాపు సంఘ సభ్యులు గ్రామ అధ్యక్షుడిగా దశరథం రాంబాబు, ఉపాధ్యక్షుడిగా అగ్గు ప్రశాంత్ మండల కోశాది, కారిగా బర్ల సదానం దం,ప్రధాన కార్యదర్శిగా బర్ల సంతోష్, సహాయక కార్యదర్శిగా బర్ల భూచ్చయ్య, కమిటీ సభ్యులుగా దశరథం, బర్ల శ్రీనివాస్, సాయి కృష్ణ,లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గ్రామ అధ్యక్షుడు మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం కోసం నిరంతరం పనిచేస్తామన్నారు. సంఘ అభివృద్ధి కోసం తొర్పడుతమని వాగ్దానం చేశారు. మా మీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు కులస్తులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థల పరిశీలన



**ముత్తారం అక్టోబర్ 15(జనంసాక్షి)** ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శత్రాజ్ పల్లె శివారులోని 181 సర్వే నెంబర్ లోని భూమిలో 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి స్థలాన్ని బుధవారం రోజున ముత్తారం మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు,కమాన్ పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని బచ్చం రావు తోపాటు విద్యుత్ శాఖ మండల అధికారి సంతోష్ రెడ్డి కలసి పరిశీలించారు.ఈ సందర్బంగా నాగినేని మాట్లాడుతూ రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారముతో సబ్ స్టేషన్ మంజూరు అయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.ఎన్నో సంవత్సరాల కల నెరవేరుతుండడంతో శత్రాజ్ పల్లె, ముత్తారం రెండు గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ పోచమల్లు తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ఓసీపీ-1 ప్రాజెక్టులోని కార్మిక సమస్యలను పరిష్కరించాలి

### ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతియాదవ్

**యైటీంక్లయిన్ కాలని అక్టోబర్ 15 (జనంసాక్షి)** : సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-1 ప్రాజెక్టులో పని చేస్తున్న కార్మిక సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టీయూసీ కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతియాదవ్ అన్నారు. బుధవారం ప్రాజెక్టు ఆవరణలో నిర్వహించిన గేట్ మీటింగులో ఆయన మాట్లాడారు. కార్మికులు ఎదురుకుంటున్న పలు సమస్యలు, కాలనీలోని కార్మిక కుటుంబాల సమస్యలపై యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. గత 6 నెలల నుండి మరమ్మతులో ఉన్న ఆర్వో ప్లాంట్ వెంటనే మరమ్మతు చేయాలని, అత్యధిక జనాభా దృష్ట్యా మరో ప్లాంటు నిర్మించాలని యాజమాన్యాన్ని కోరారు. గనిలో పలు సమస్యలు ఉన్న కార్మికులు ఇబ్బందులతో ఉత్పత్తికి సహకరిస్తూ పనిచేస్తున్నప్పటికీ ఎన్నిసార్లు విన్నవించినా గనిలో సమస్యలపై యాజమాన్యం పట్టించుకోవడంపై తీవ్రంగా మండిపడ్డారు. మోటార్ గ్రేడర్లు, డోజర్ల తగినన్ని అందుబాటులో లేకపోవడం, డంపర్లు, వాటర్ ట్యాంకర్ల సస్పెన్షన్ రిపేర్ చేయకపోవడం, హాల్ రోడ్ల కండిషన్ బాగు చేయకపోవడం వీటన్నింటిని వెంటనే బాగు చేయించాలని కోరారు. మూడు షిఫ్ట్ లలో ఉత్పత్తి కోసం కమ్యూనికేషన్‌లో పనిచేసే ఉద్యోగులకు యాక్టింగ్ అలవెన్సు చెల్లించాలని కోరారు. క్వారిలో తగినంత లైటింగ్ అందుబాటులో లేకపోవడం, బీ16 షావల్ క్యాబిన్ వైబ్రేషన్ను రిపేర్ చేయకపోవడం, పలు మరమ్మతులతో ఉన్న డ్రిల్స్, బొగ్గును బ్లాస్టింగ్ చేయకుండా ఎత్తడం వలన షావల్స్ చాలావరకు డ్యామేజ్ అవుతున్నాయని వెంటనే మరమ్మత్తులు చేయించాలన్నారు. సంవత్సరం కాలం గడిసిన లెథర్ షూస్ ఇవ్వకపోవడం పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని యాజమాన్యాన్ని కోరారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిన పలు నియామక పత్రాలు ఇవ్వడానికి మాట్లాడడం జరిగిందని, సొంతింటి కళ కొరకై డిప్యూటీ సీఎం, మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ప్రయత్నాలు జరుగుచున్నవని, పెర్క్స్ పై ఐటి మినహాయింపు, పెండింగ్‌లో ఉన్న విజిలెన్స్ కేసుల సత్వర పరిష్కారం విషయంలో మాట్లాడడం జరిగిందని, పోతన కాలనీలోని కమ్యూనిటీ హాలు అద్దె పెంపు ఐఎన్టియుసి పరంగా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్మికుల కుటుంబాల సౌకర్యార్థం నిర్మించిన కమ్యూనిటీ హాలు అద్దె నామమాత్రం ఫీజు పాత పద్ధతిలోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాడుగుల ప్రభాకర్ రెడ్డి, కొండల్ రెడ్డి, సలీం, గంధం శ్రీనివాస్, రమేష్, చారి, రామచంద్రరావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీఎంఎస్ కృషితోనే సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు దీపావళి బోనస్

### బిఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య



**గోదావరిఖని, జనంసాక్షి** :సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు 2024-25 సంవత్సరం పి ఎల్ ఐ ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ దీపావళి బోనస్ చెల్లింపులకు సర్కులర్ జారీ చేయాలనీ బిఎమ్మెస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య తెలిపారు.గోదావరిఖని ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 24-09-2025 తేదీ నాటి నోటీసు నెం. ఎస్సీ/88 ద్వారా కోల్‌కతాలో 25.09.2025న జరిగిన స్టాండర్డ్ డైజేషన్ కమిటీ (ప్రామాణికరణ కమిటీ జె బి సి సి ఐ. 11 ),6వ సమావేశంలో సిఐఎల్ దాని అనుబంధ సంస్థలు, సింగరేణి నాన్-ఎగ్జిక్యూటివ్ కేడర్ ఉద్యోగులకు 2024-25 సంవత్సరానికి పెర్ఫార్మెన్స్ లింక్డ్ రివార్డ్ (పి ఎల్ ఆర్) బోనస్ చెల్లింపులు చెల్లించాలని అంగీకరించిన సమావేశం జాతీయ కార్మిక సంఘాల ప్రతినిధులు, కోల్ ఇండియా లిమిటెడ్ సిఐఎల్ ,అనుబంధ సంస్థలు సింగరేణి ప్రతినిధులు కాంట్రాక్ట్ కార్మికులకు పి ఎల్ ఐ/బోనస్ చెల్లింపు, బోనస్ యాక్ట్ 1965 అంశాన్ని కొత్త కాపు లక్ష్మారెడ్డి బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్ సూచన మేరకు లేవనెత్తిన ఏబీకేఎంఎస్-బి.ఎం.ఎస్ ప్రతినిధులు సుధీర్ గురుడే, సుర్జిత్ సింగ్, టీ.ఎస్ పవన్ కుమార్ సుదీర్ఘ చర్చల అనంతరము అంగీకరించిన కోల్ ఇండియా, సింగరేణి యాజమాన్యం మైనింగ్ మరియు నాన్ మైనింగ్ పని స్థలములలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ నిమగ్నమైన కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు. మైనింగ్, నాన్ మైనింగ్ ప్రదేశములలో విధులో నిమగ్నమైన కాంట్రాక్ట్ కార్మికులకు ప్రొడక్షన్ లింక్ ఇన్సెంటివ్ పథకం ప్రకారం బోనస్ అమలు చేయాలని నిర్ణయించినారు. మైనింగ్ మరియు నాన్ మైనింగ్ ప్రదేశములలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ బోనస్ యాక్ట్ 1965 ప్రకారం, బోనస్ చెల్లింపు చట్టంలోని సంబంధిత నిబంధనల ప్రకారం బోనస్ చెల్లించాలని నిర్ణయించారన్నారు.కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా నవంబర్ 5తేదికి ముందు చెల్లించాలని సర్కులర్ జారీ చేసినారు (పి ఎల్ ఐ) ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్, బోనస్ చెల్లింపులు కోల్ ఇండియా మాదిరిగా ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేసినారు.కాంట్రాక్ట్ కార్మికులకు పి ఎల్ ఐ ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీం (దీపావళి) బోనస్ చెల్లింపులకు సింగరేణి కూడా కోల్ ఇండియా మాదిరిగా అమలు చేయాలని నిర్ణయించినారని తెలిపినారు పాల్గొన్న నాయకులు గుండబోయిన భూమయ్య, బండారి శ్యాంసుందర్, చిగురు లక్ష్మణ్, గొడుగు సమ్మయ్య, కాల్వ శ్రీనివాస్ రెడ్డి, పెద్దెల్లి కుమారస్వామి, సొల్లు శ్రీనివాస్, గట్ల జగదీష్, బియ్యాల మహేందర్, కొమురవెల్లి విశ్వనాథ్, వేల్పుల సతీష్, రామిండ్ల సదానందం, కే. మహేందర్, గడ్డం సురేష్, మునిగంటి అశోక్, పాలడుగు వినయ్, తూడి మహేష్, పూసాల నరేష్, రాపల్లి శ్రీకాంత్, ఆది శ్రావణ్, ఏ.రవీందర్, సిహెచ్ మల్లయ్య, జంగా శ్రీనివాస్, ఎం శ్రీకాంత్, కె వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో రాతి కట్టాలే నిర్మించాలి



### అభివృద్ధిలో కాంక్రీటు సిమెంటు కట్టడాలు వాడితే సహించేది లేదు

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15(జనంసాక్షి).**సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్న సన్నిధిలో జరుగుతున్న అభివృద్ధిలో భాగంగా ఇప్పుడు నిర్మించే నిర్మాణాలన్నీ రాతి కట్టడంలో మాత్రమే ఉండాలని,సిమెంటు కాంక్రీటు కట్టడాలు ఉంటే ఆలయ చరిత్రకు భంగం అలగడమే కాకుండా, సుదురా ప్రాంతాల నుండి వచ్చే భక్తుల మనోభావాలకు భంగం కలిగించిన వారు అవుతారని వేములవాడ బిఆర్ఎస్ నాయకులు బుధవారం దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, ఇంచార్జ్ కమిషనర్ శైలజ రామయ్యర్ కు వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ యాదాద్రి పుణ్యక్షేత్రం తరహాలోనే రాజన్న క్షేత్రంలో కృష్ణ శిలాలు, నల్లరాతి కట్టడాలు వాడాలని ఈ విధంగా కట్టడాలు నిర్మిస్తే వచ్చే భక్తులకు ఆలయంలో ఎంతో ఆహ్లాద కరమైన వాతావరణం నెలకొంటుం దన్నారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీని వాస్ మీడియాలో ఇటీవల మాట్లాడుతూ 60 నుంచి 70 పిల్లర్లు సిమెంటుకాంక్రీట్ తో కూడిన కట్టడాలు నిర్మిస్తామని అంటున్నారు. దీనివల్ల ఆలయ ప్రాసస్యం చరిత్ర దెబ్బ తినడమే కాకుండా భక్తుల మనోభావాలను దెబ్బతీసిన వారవుతారన్నారు. ఆలయంలో మాత్రం రాతి కట్టడాలు నిర్మించాలని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్,సిరిగిరి చందు, జోగిని శంకర్, గోలి మహేష్ పాల్గొన్నారు.

## ఘనంగా పోషణ మాసం కార్యక్రమము

**మల్లాపూర్ అక్టోబర్15 (జనం సాక్షి)**ముత్యంపేటలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ పాఠశాలలో పోషణ మాసం పై ప్రత్యేక సమావేశాన్ని గర్భిణీలు, బాలింతలతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపూర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ మాట్లాడుతూ బాలింతలు, గర్భిణీలు తీసుకోవలసిన పోషకాలను వివరించారు. మనం తీసుకునే ఆహారంలో ఎలాంటి పోషక విలువలు ఉన్నాయో, పోషకాలపై ఎలాంటి ఆరోగ్య లాభాలు ఉంటాయో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయులు ఆమెటి శ్రీలత, దాసరి లక్ష్మి, సుద్దాల కృష్ణవేణితో పాటు గర్భిణీలు బాలింతలు పిల్లల అంగన్వాడి పాల్గొన్నారు.



## జనగామ రైతులతో చర్చించిన డిప్యూటీ కలెక్టర్



**గోదావరిఖని, జనం సాక్షి** :జనగామ గ్రా మంలో బి. శ్రీరా ములు స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఎల్ ఏ యూనిట్ పెద్దపల్లి జనగామ గ్రామంలో 15 ఎకరాల భూమిని జి.డి.కే కోల్ మైన్ కొరకు సింగరేణి కంపెనీ సేకరించడంలో భాగంగా పబ్లికేషన్ ఆఫ్ నోటిఫికేషన్ ను ప్రచురుంచడం కొరకై భూమి స్థితిని పరిశీలన చేసి ఆ భూమిలో సాగు చేసుకుంటున్న రైతులతో చర్చించడమైనది.ఈ కార్యక్రమ ములో సతీష్ డిప్యూటి తహసీల్దారు, ఎల్ ఏ యూనిట్ పెద్దపల్లి, లక్ష్మి డిప్యూటి తహసీల్దారు రామగుండం, సురేశ్ కృష్ణ, మండల్ సర్వేయర్ రామగుండం, చంద్రశేఖర్, యస్. ఓ. టు జియం, ఆర్.జి-1, రమేష్ , పి.ఓ, జి.డి.కే కోల్ మైన్, ఆర్.జి-1 లక్ష్మిరా జు, ఏరియా సర్వే ఆఫీసర్, ఆర్.జి-1 సాంబశివరావు , ఎస్టేట్స్ ఆఫీసర్, ఆర్.జి-1, జనగామ రైతులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం, పోతుగల్ గ్రామం లో ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ. వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి. రాములు, సిపిఐ మండల ఇంచార్జ్ కామ్రేడ్ గుంటి. వేణు , తంగళ్లపల్లి మండల కార్యదర్శి సోమ. నాగరాజు, ఏఐటీయూసీ అనుబంధ హమాలి సంగం జిల్లా సహాయ కార్యదర్శి అనవేణి. బుదన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అంజ వేణు మాట్లాడుతూ దేశంలో ఏఐటీయూసీ 1920, అక్టోబర్ 31 న కాన్పూర్ లో స్థాపించబడి, దేశ స్వతంత్రం రాక ముందునుండే కార్మికులకు హక్కులకోసం పోరాడుతూ కనీసం వేతనాలు, సమ్మె హక్కు, సంగం పెట్టుకొనే హక్కు, లాంటి అనేక హక్కులు దేశంలో ఏఐటీయూసీ పోరాటల వల్లే వచ్చాయి. ఆ పోరాటం స్ఫూర్తిని అందుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భవన నిర్మాణం, అంగన్వాడీ, 2 ఏఎన్ఎం కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్, పవర్ లూం, బీడీ, హమాలి, సివిల్సప్లై, మధ్యాహ్నంభో జనం,స్కావేంజర్ అటెండర్స్,మున్సిపల్, గ్రామపంచాయతీ, దేవస్థానం, మిషన్ భగీరథ, ఆటో కార్మికులు, ఉపాది హామీ కార్మికులు, రైతులు –రైతు కూలీల కోసం పోరాటలు చేయడం జరిగింది. కావున భవిష్యత్తు పోరాటాలు నిర్మాణం, కార్మిక హక్కుల సాధన కోసం ఏఐటీయూసీ జిల్లా 4వ మహాసభ, వేములవాడ లోని గుమ్మి. పుల్లయ్య భవన్ లో 26 న నిర్వహిస్తున్నామని కావున కార్మికులు అన్ని రంగాల వారు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో నర్సన్న, రవి, బాలయ్య, బాబు, పర్సరాములు, శ్రీను, బిక్షపతి, చంద్రం, మహేష్, దేవరాజు, రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన జీవితాలు నాశనం అవుతున్నాయి



## ప్రజలకు మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించాలి

### జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, అక్టోబర్ 15 (జనం సాక్షి)** : నేటి సమాజంలో మాదక ద్రవ్యాలు తీసుకుంటూ వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ప్రజలకు మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అధ్యక్షతన మెప్మా ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించే విధంగా ముగ్గులు వేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ అయాజ్ మాట్లాడుతూ మాదకద్రవ్య దుర్వినియోగం వల్ల చాలా మంది జీవితాలు నాశనమయ్యాయని ఆయన అన్నారు. ఈ చెడు ప్రభావాల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేయాలని మనం మాదకద్రవ్య రహిత పట్టణంగా జమ్మికుంటను సాధించాలన్నారు.మాదకద్రవ్య వ్యసనం బానిస, వ్యక్తి, కుటుంబం సమాజంలోని పెద్ద వర్గంపై వినాశకరమైన ప్రభావాన్ని చూపుతుందని, ఇది తీవ్రమైన ఆందోళన కలిగించే విషయంగా మారిందని ఆయన అన్నారు.మాదకద్రవ్య రహిత సమాజాన్ని సాధించడానికి మనం ప్రతిజ్ఞ చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎ.డి. ఎంసి. మల్లీశ్వరి ఐసిడిఎస్ సూపర్వైజర్ శిరీష, సి.ఎల్. అర్పిలు అర్పిలు,ఓబీలు,సంఘ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సమన్వయం- ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలి



## పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా..

**గోదావరిఖని, జనంసాక్షి :**సెప్టెంబర్ నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఏసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజిన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, సైబర్ క్రైమ్స్ , సూసైడ్, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవిదంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్, కేసుల పరిష్కార శాతం పెంచాలి, పాత/దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న (యు ఐ, పి టి) కేసుల త్వరతగతిగన పరిష్కారించాలి. కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్దతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ కేసు లలో, పోక్సో కేసు లలో బాధితులకు కంపన్సేషన్ త్వరగా అందేలా చూడాలి. కన్విక్షన్ శాతాన్ని పెంచాలి.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, విలేజ్ రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేయాలి. రోడ్ సేఫ్టీ వాలింటర్స్ ను తయారు చేయాలి అని ఆదేశించారు. ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం అవసరమని తెలిపారు. సమస్యలకు తక్షణ పరిష్కారం కోసం బాధితులకు సకాలంలో సహాయం అందేలా చూడాలని సూచించారు. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి, డ్రగ్స్ వంటి నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, సీసీపిఎస్ ఏసీపీ రంగా రెడ్డి, సిసియస్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు పాల్గొన్నారు.

# ముత్తారంలో పోషణ మాసం కార్యక్రమం



**ముత్తారం అక్టోబర్ 15(జనంసాక్షి )**సరైన పోషణతో ఆరోగ్యవంతమైన రాష్ట్రంగా తీర్చి దిద్దాలనే నినాదంతో ప్రతి ఏటా పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అంగన్వాడి సూపర్వైజర్ స్వప్న పేర్కొన్నారు. ముత్తారం మండలం మైదంబండ అంగన్వాడీ పాఠశాలలో బుధవారం రోజున పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్వాడీ సూపర్వైజర్ మాట్లాడుతూ గర్భిణీలకు శ్రీమంతం ,పిల్లలకు అన్నప్రాసన అక్షరాభ్యాసం వేడుకలు నిర్వహించడం జరిగింది. పోషకాహారంపై పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించడం జరిగింది.ఆయిల్,షుగర్ వాడకాన్ని తగ్గించాలని, మంచి పోషణ ఆహారం కలిగిన పాలు, పండ్లు ఆకుకూరలు, కూరగాయలు,చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు అంగన్వాడి ఆయాలు, గర్భిణీలు, బాలింతలు తల్లులు,పిల్లలు పాల్గొన్నారు.

# మహమ్మద్ నగర్ మండలంలో సబ్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## పలు కార్యాలయాల సిబ్బంది గైరాజరు పై ఆగ్రహం



**నిజాంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి)** మహమ్మద్ నగర్ మండలంలో గల ప్రభుత్వ కార్యాలయాల్లో సిబ్బంది గైరాజరు కావడంతో సబ్ కలెక్టర్ కిరణ్మయి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు మహమ్మద్ నగర్ మండల కేంద్రాన్ని ఆకస్మిక తనికి నిర్వహించారు. మండల కేంద్రంలో గల తాసిల్ కార్యాలయాన్ని సందర్శించగా తహసిల్దార్, సిబ్బంది సమయపాలన పాటించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మండల కేంద్రంలో గల పల్లె దావకానను సందర్శించారు. పల్లెదవనలో డాక్టర్ గైరాజాలపై మండిపడ్డారు ఒక నెల రోజుల నుంచి పల్లె దావకాన లో రిజిస్టర్ నమోదు చేయకపోవడంతో ఆగ్రహించారు. సంబంధిత జిల్లా ఆరోగ్య అధికారికి చరవాణిలో సంప్రదించి తగు చర్యలు చేపట్టాలని అన్నారు. అనంతరం మండలంలోని కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వేగవంతంగా ఇందిరమ్మఇళ్ల నిర్మాణం చేయించి బిల్లులను ఇందిరమ్మ ఇళ్ల అర్హులకు సకాలంలో అందించాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో పరిశుద్ధ పనులు నిలిచిపోవడంపై పంచాయతీ కార్యదర్శులను మందలించారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు పర్యవేక్షించి పారిశుద్ధ్య పనులను జరిగేలా చూడాలని సూచించారు.

# కృష్ణవేణిలో విజ్ఞానమేల



**గోదావరిఖని, జనంసాక్షి :**పారిశ్రామిక ప్రాంతంలోని కృష్ణవేణి విద్యాసంస్థలలో బుధవారం ఎస్ ఎల్ సి కార్యక్రమంలో భాగంగా ( విజ్ఞానమేల) ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంజుల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. రిబ్బన్ కటింగ్ తో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కృష్ణవేణి పాఠశాల ఆవరణలో వైజ్ఞానిక ప్రయోగాత్మకమైన ప్రయోగాలను తిలకించారు.ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని విద్యార్థులు వైజ్ఞానిక భాషతో పాటు తెలుగు, హిందీ భాషలలో, ఉపన్యాసం ఇవ్వడం జరిగినది.కృష్ణవేణి పాఠశాల అకాడమిక్ ప్రిన్సిపాల్ యం. రామకృష్ణ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులలో విద్యతోపాటు విద్యార్థులలో ఉన్నటువంటి వైజ్ఞానిక సృజనాత్మకతను వెలికి తీయడానికి ఈ కార్యక్రమము ఎంతగానో ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం కృష్ణవేణి విద్యాసంస్థలకే సాధ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పోషకులు, విద్యార్థులు 100కు పైన ప్రయోగాత్మకమైన ప్రయోగాలు చేయడం చాలా సంతోషకరం అని అన్నారు. చివరిసారిగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ఇంతగా విజయవంతం చేసిన కృష్ణవేణి విద్యాసంస్థల పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సత్యనారాయణ, ఎన్ .రాజు రెడ్డి, సి.హెచ్ శైలజ, ఉపాధ్యాయ బృందం ను అభినందించారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థి ఎంపిక అభినందించిన కృష్ణప్రియ సంజీవ్




**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం అఖిల్ కుమార్ 16 నుండి 18 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా మాటేటి కృష్ణప్రియ సంజీవ్, మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమత పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాల కోసం కృషి ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఎలిగేడు,అక్టోబర్ 15(జనంసాక్షి) :** ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు ఒకే మాడల్ లో కొత్త భవనాలను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని 305 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి టీచర్లకు, ఆయాలకు కొత్తగా డ్రెస్ కోడ్ రెండు జతల వస్త్రాలను బుధవారం ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ, చాలా గ్రామాల్లో అంగన్వాడి భవనాల సమస్యలు ఉన్నాయని చెప్పారు. సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇంట్లో తల్లి తల్లితో సమానంగా వీరు పిల్లల పట్ల అంకితభావంతో సేవలు అందిస్తున్నారని చెప్పారు. పిల్లలకు ఒకవైపు నర్సరీ విద్యను అందిస్తూనే మరోవైపు మంచి పోషకాలతో ఉన్న పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. గర్భిణీలకు, బాలింతలకు రెండు ఏళ్లుగా ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్టు చెప్పారు. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను సైతం 'బాలామృతం' అందిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఆన్లైన్లో వివరాలను నమోదు చేస్తూ పూర్తి పారదర్శకంగా అంగన్వాడి సేవలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త డ్రెస్ కోడ్ వస్త్రాలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిడిపిఓ, పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఇంటింటికి తిరిగి మంచినీటిని పరిశీలిస్తున్న కమిషనర్



**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (జనంసాక్షి) :** గత పది రోజులుగా మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ప్రజలకు మానేరు వాగు నుండి రావలసిన మంచి నీటికి ఇబ్బందులు ఏర్పడడంతో, ఎట్టకేలకు మానేరు బావి వద్ద గత పది రోజులుగా వాటర్ సప్లై మున్సిపల్ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసి బుధవారం నుండి యదేచ్చగా మున్సిపల్ ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. మంచినీటి సరఫరా లో ఉన్నటువంటి లోపాలను సవరించేందుకు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ స్వయంగా ఇళ్లలోకి వెళ్లి మంచినీరు త్రాగి మరీపరి శీలించారు. ఇలా కమిషనర్ నిర్విరామంగా కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పుకోవ డంలో అతిశయోక్తి లేదు. మంచినీటి సరఫరాయే, కాకుండా ప్రతి పనిలో నిబద్ధత చూపిస్తూ, మున్సిపల్ పరిధిలోని అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఇలాంటి కమిషనర్ సుల్తానాబాద్ కు రావడం పట్ల పలువురు మున్సిపల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంచినీటి సరఫరాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

### స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించడమే లక్ష్యం
### త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వండి




సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పేర్కొన్నారు.మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ బుధవారం పరిశీలించారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలిoచారు. వాటర్ ట్యాంకులను బావి ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరు ను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి 45 నిమిషాల చొప్పున మంచి నీటిని అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించుకోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బంది పాక మహేష్,తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి దళితులకు ఇవ్వండి

### వినతి పత్రం అందించిన ఉ ట్ల వరప్రసాద్



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష పదవి దళితుడైన తనకు ఇవ్వాలని మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్, ఏఐసిసి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపీ జయకుమార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులకు పెట్టింది పేరు అని, గత ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం శ్రమించానని తెలిపారు. తాను గత పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేసిన నాకు ఎంపీ టిక్కెట్టు దక్కలేదని, కనీసం పార్టీలోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తనకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. కాగా వరప్రసాద్ సుశిక్షితుడైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా వివిధ హోదాలలో పనిచేసి,కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని, అప్పటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పనిచేశాడు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న వరప్రసాద్ కు ఇప్పటివరకు కనీసం రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవిని ఇవ్వకపోవడం బాధాకరమని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పార్టీ అని దళితులందరూ కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతూ ఓటు బ్యాంకుగా మారారు. అయినా కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం, దళితులకు ఏ ఒక్క నామినేటెడ్ పదవిని ఇవ్వకపోవడం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీలో కూడా దళితులకు న్యాయం జరుగుతలేదన్న అపోహలు ఉన్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వరప్రసాద్ లాంటి దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## కొడుకు పట్టించుకోవడం లేదని రూ.3 కోట్ల ఆస్తిని ప్రభుత్వానికి దానం చేసిన మాజీ ఎంపీపీ

### మాయమవుతున్న బంధాలు బాంధవ్యాలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** ఆస్తి కోసం వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని, కొడుకును చూసి సంచలన నిర్ణయం తీసుకొని ఉన్న ఆస్తిని ప్రభుత్వానికి అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నాడు మాజీ ఎంపీపీ. వివరాలలోకి వెళితే,హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో తన కొడుకు రంజిత్ రెడ్డి ఆస్తి లాక్కొని, ఇంటి నుండి గెంటేశాడని, తన కూతురికి కట్నం కింద ఇచ్చిన భూమిని సైతం ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేశారు.తన సొంత ఇంటిని, తన భార్య పేరిట ఉన్న భూమిని సైతం లాక్కుని ,తనపైనే దాడి చేశాడని శ్యామ్ సుందర్ రెడ్డి కొడుకు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో 3 ఎకరాలను ప్రభుత్వానికి ఇవ్వాలనినిర్ణయించుకున్న శ్యాంసుందర్ రెడ్డి, చివరకు హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ను కలిసి, మూడు ఎకరాల భూమిని దానికి సంబంధించిన దస్త్రాలను అప్పగించారు.ఆ స్థలంలో చనిపోయిన తన భార్య వసంత పేరిట ఒక భవనం నిర్మించాలని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారికి ఇది ఒక గుణపాఠం కావాలని శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. కాగా శ్యామ్ సుందర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని మేధావులు పలువురు సూచిస్తున్నారు.

## మాల్లూరులో కోకో క్రీడా పోటీలు

**నిజంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి)**

నిజాంసాగర్ మండలంలోని మల్లూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు పిట్లం జోనల్ కోకో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మాల్లూరు పాఠశాలలో పిట్లం, పెద్ద కొడప్గల్, నిజం సాగర్ మండలాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అండర్ 14, అండర్ 17 విద్యార్థి నీ విద్యార్థులకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి కోకో పోటీలకు పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల సిబ్బంది, మల్లూరు ఉన్నత పాఠశాల సిబ్బంది టీడీ ఎన్ రాజు, జావిద్ సంతోష్ సంజీవ్ సాయిలు ధర్మేందర్ ప్రియాంక అన్నపూర్ణ రాజు లాల్ సింగ్ గ్రామస్తులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# అథ్లెటిక్స్‌లో రాణిస్తున్న "ఆనంది"




**మంథని, (జనంసాక్షి) :** ఒడిస్సా రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ లోని కళింగ స్టేడియంలో ఈ నెల 14న నిర్వహించిన 40వ నేషనల్ జూనియర్ ఛాంపియన్షిప్ అండర్ -16 విభాగంలో నల్లవెల్లి ఆనంది మూడోవ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడల్ సాధించింది. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కు చెందిన నల్లవెల్లి శంకర్ - భారతిల రెండొవ కుమార్తె ఆనంది గుండారం గ్రామంలో గల కమాన్ పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియేట్ మొదటి సంవత్సరం చదువుతుంది. అథ్లెటిక్స్ లో గత కొన్నేండ్లుగా రానిస్తూ.. మెడల్స్ సాధిస్తూ.. ముందుకు సాగుతుంది. తాజాగా భువనేశ్వర్ లో మరోమారు అథ్లెటిక్స్ లో రానించి మెడల్ సాధించడం పట్ల లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్ పూర్ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ఆనంద్ కోచ్ సుబ్బారావు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సారంగపాణి జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ కార్యదర్శి గట్టయ్య ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి లక్ష్మణ్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా ఆనంది పాల్గొంటున్న టోర్నిల్లో ప్రతిభతో మెడల్స్ సాధించడం గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఇంకా ఇలా అవార్డులు అందుకోవాలని, పుట్టిన ఊరుకు రాష్ట్రానికి, దేశానికి కూడా పేరు తీసుక వచ్చే తెచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## మాల్లూరు సబిస్టేషన్‌లో టౌన్ బ్రేకర్ ఏర్పాటు



**నిజాంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి)**నిజంసాగర్ మండలంలోని మల్లూరు సబ్ స్టేషన్ లో టౌన్ బ్రేకర్ ఏర్పాటు చేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. బుధవారం నాడు కామారెడ్డి జిల్లా విద్యుత్ శాఖ సూపర్డెంట్ ఇంజనీర్ మాల్లూరు గ్రామానికి సంబంధించిన టౌన్ బ్రేకర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డి ఈఇ పార్థసారథి, పిట్లం ఏ డి ఈ శ్రావణ్,ఏ ఈ మోహన్ నాయక్, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్మెన్ నాగరాజు, షేర్ అలీ, జూనియర్ లైన్మెన్ బాలయ్య, ఆపరేటర్ సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## నూతన విద్యార్థినులకు స్వాగతం సుస్వాగతం



**సదా శివనగర్ అక్టోబర్ 15( జనం సాక్షి)** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్ )నందు డే ఫ్రెషర్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించడం జరిగింది. మొదటగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, జ్యోతి ప్రజ్వలన చేసి, ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలికారు.కార్యక్రమం లో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన మిస్ ఫ్రెషర్స్ కాంపిటీషన్ లో మిస్ ఫ్రెషర్ గా డి.రిషిక,మిస్ టాలెంట్ గా టి. అరుణ, మిస్ స్టైలిష్ గా ఎం. శిరీష గెలుపొందారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపల్ మీనా, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ గాయత్రి రమ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

### 19న రామగుండం ప్రాంతీయ ఆసుపత్రి ఆర్.జీ.ఏరియాలో

## సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

**గోదావరిఖని, జనంసాక్షి :**ఈనెల 19న (ఆదివారం)కంపిటెంట్ అథారిటీ సూచనల మేరకు రామగుండం ఏరియా ఆసుపత్రి ఆర్.జీ.లో కార్డియాలజీ, న్యూరాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ విభాగాలలో సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహించబడుతుంది.ఈ శిబిరంలో ఓమెగా హాస్పిటల్స్ నుండి నిపుణ వైద్యులు పాల్గొని సేవలు అందించనున్నారు. ఆర్.జీ.1, ఆర్.జీ.2, ఆర్.జీ.3, ఏఎల్పీ ప్రాంతాల ఉద్యోగులు, వారి ఆధారులు, సిపిఆర్ఎంఎస్ ఎన్ఈ, సిపిఆర్ఎంఎస్ ఎన్ ఈ కార్డ్ హోల్డర్లు, వారి జీవిత భాగస్వాములు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.నమోదు (రిజిస్ట్రేషన్) బుధవారం నుంచి ఆర్.జీ. ఏరియా హాస్పిటల్‌లో ప్రారంభమవుతుంది.కేవలం నమోదు చేసుకున్న వారికే వైద్య సలహా (కన్సల్టెన్సీ) లభిస్తుంది.ఈ కార్యక్రమం గురించి మైన్‌లు, ఓసీలు, వివిధ శాఖల్లో విస్తృత ప్రచారం చేయవలసిందిగా కోరడమైనది.



## కాంగ్రెస్ బాకీ కార్డు పంపిణీ చేసిన బిఆర్ఎస్ నాయకులు

**గంభీరావుపేటఅక్టోబర్ 15 (జనం సాక్షి):**గంభీరావుపేట మండల కేంద్రంలోని ముస్తఫా నగర్ గ్రామంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుతో. మండల కేంద్రంలోనీ ముస్తఫా నగర్ గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు బాకీ కార్డులు విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 22 నెలల పాలనలో ప్రజలను నమ్మించి మోసం చేసింది. ఓటు కోసం మీ ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకులను నిలదీసి అడగండి కాంగ్రెస్ ప్రభుత్వం ఏ అభివృద్ధి చేసింది మండలంలో యురియ కొరత వలన రైతుల కొంతమంది యురియ వేయలేక ఇబ్బందులకు గురయ్యారు. చెప్పులు ఆధార్ కార్డులు లైన్లో పెట్టి సొమ్మసిలారు. ఆరు గారంటీల పేరిట ప్రజలు నమ్మించి ఓటు వేయించుకున్నారని, తెలిపారు, ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబర్ బండ రమేష్, నరసింహారావు,జిల్లా నాయకులు శివంది దేవేందర్ కార్యకర్తలు చిలుక నందం కుడుకల తిరుపతి బండ విష్ణు కొక్కు వెంకటి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సైబర్ క్రైమ్ కి పాల్పడే నేరగాళ్ల వైఖరిపై అవగాహన

**గోదావరిఖని, జనంసాక్షి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖనిలో ఎన్ సీ సీ, మహిళా సాధికార విభాగం, ఎన్ ఎస్ ఎస్‌లి అధ్వర్యంలో డిఎస్పి వెంకట రంగారెడ్డి సిసిపిఎస్ రామగుండం ఆదేశాల మేరకు సైబర్ క్రైమ్ సిబ్బంది ఏఎస్ఐ కృష్ణంరాజు, హెడ్ కానిస్టేబుల్ సంతోష్, పోలీస్ కానిస్టేబుల్ వెంకటేష్, సతీష్ కుమార్, ఎన్. సీ సీ ఏ ఎన్. ఓ. లెఫ్టినెంట్ బి. తిరుపతి సైబర్ క్రైమ్ ఉచ్చులో పడేయడానికి ఎంచుకునే వివిధ రకాల మార్గాల ఫై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సైబర్ నేరగాళ్ల ఎంచుకునే వివిధ రకాల సాఫ్ట్ మార్గాలైన ట్రెండింగ్ లో ఉన్న డిజిటల్ అరెస్ట్, బిజినెస్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్ , లోన్ యాప్ ఫ్రాడ్, ఏ.పీ.కే యాప్ అండ్ కే.వై.సీ ఫ్రాడ్, సోషల్ మీడియా ఫ్రాడ్ లాంటి అనేక రకాల అంశాల గురించి విద్యార్థులకి వివరించి అవగాహన కల్పించారు. దీనిలో విద్యార్థులు అంద రు పాల్గొని వారి యొక్క సందేహాలను నివృతి చేసుకు న్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, ఎన్. ఎస్. ఎస్. వాలంటీర్లు, ఎన్. సీ. సీ క్యాడెట్స్, ఇతర విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.




## ఒకరి అరెస్ట్, 9 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం స్వాధీనం



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి):**ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన భారీ మొత్తంలో రేషన్ పిడిఎస్ బియ్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం సుమారు 7:00 గంట లకు ముస్తాబాద్ ఎస్సై గణేష్ ఉత్తర్వుల మేరకు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న కానిస్టేబుళ్లు ఎండి. ఖాసీం, పి.శ్రీనివాస్ లకు ముస్తాబాద్ గ్రామ శివారులోని ఓ ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం అందింది.వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి, వారి అనుమతితో ముస్తాబాద్‌కు చెందిన విధూతి సాయిబాబా (25) కులం(బేడ బుడిగజంగం) ఇంట్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 22 సంచులలో నిల్వ ఉంచిన 9 క్వింటాళ్ల ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ బియ్యం లభించాయి. పేద ప్రజలకు పంపిణీ చేయాల్సిన ఈ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచినట్లు గుర్తించారు. ?కానిస్టేబుల్ ఎండి. ఖాసీం అందించిన దరఖాస్తు మేరకు, విధూతి సాయిబాబాపై కేసు నమోదు చేసి, అక్రమంగా నిల్వ ఉంచిన పిడిఎస్ బియ్యంపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు ముస్తాబాద్ పోలీసులు తెలిపారు. ప్రజల బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా పోలీసులు హెచ్చరించారు.

## వల్లంపల్లిలో అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు



**మేడిపల్లి,అక్టోబర్15 (జనంసాక్షి):**వల్లంపల్లి గ్రామంలోని అబ్దుల్ కలాం జ్ఞాన వేదిక - గ్రంథాలయం వద్ద భారతరత్న, దివంగత రాష్ట్రపతి డా ఏపీజే అబ్దుల్ కలాం గారి జయంతి వేడుకలు మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. మేడిపల్లి మండల ఎస్ ఐ శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కలాం ఆశయాలను విద్యార్థులకు యువతకు వివరించారు. భీమారం మండల అధ్యక్షులు నరేష్ రెడ్డి,పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాట్లాడుతూ భారతదేశాన్ని రక్షణ రంగంలో అగ్రగామిగా నిలపడంలోనూ, దేశాన్ని అణ్వస్త్ర దేశంగా నిలబెట్టిన ఘనతగా అబ్దుల్ కలాం దేనని తెలిపారు. కలాం పేరున నిర్మించిన గ్రంథాలయంలో వారి జయంతి వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల యువత మరియు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. గ్రంథాలయంలో పుస్తకాల కొనుగోలు కోసం దోసిలి ఫౌండేషన్ తరుపున సింగిరెడ్డి నరేష్ రెడ్డి గారు 5000 రూపాయలు, చేపూరి నాగరాజు 5000 రూపాయలు, యువ రియల్ ఎస్టేట్ తరుపున సాయిని గంగారెడ్డి 2000 రూపాయలు విరాళాలు ఇచ్చారు. మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు వెల్మ నవీన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సట్టా భూమేష్, వద్దే రాంరెడ్డి, ధనిశెట్టి రాజన్న, గంగారెడ్డి, గ్రామ యూత్ సభ్యులు, పాఠశాలల హెచ్ ఎం లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐఎంఏ అధ్యక్షుడిగా డాక్టర్ కానెబోయిన తిరుపతి యాదవ్

జమ్మికుంట,అక్టోబర్ 14 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలోని సురక్ష ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ కానెబోయిన తిరుపతి యాదవ్ సోమవారం ఐఎంఏ హుజురాబాద్,జమ్మికుంట మండలాల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట మండలాలకు సంబంధించిన ఎన్నికలను సోమవారం ఎన్నికల అధికారి డాక్టర్ రామలింగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా డాక్టర్ తిరుపతి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా డాక్టర్ శ్రీనివాస్, కోశాధికారిగా విద్యాసాగర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు .ఐఎంఏ హుజురాబాద్, జమ్మికుంట మండలాల అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ తిరుపతి మాట్లాడుతూ వైద్య వృత్తిలో పనిచేస్తున్న వైద్యుల సమస్యల పరిష్కారంతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన తోటి వైద్యులకు డాక్టర్ తిరుపతి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన ఎంపీడీవో



**పెద్ద కొడప్గల్ అక్టోబర్ 15 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని పెద్ద కొడప్గల్ ఎంపీడీవో లక్ష్మీకాంత్ రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కాటేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ళను పరిశీలించి, ప్రభుత్వ అనుమతులు వచ్చిన ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించని వారి ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు సకాలంలో రావడం జరుగుతుందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్ణీత కొలతల ప్రకారం త్వరితంగా పనులు మొదలు పెట్టి పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్, కారోబార్ షేక్ జబ్బర్, లబ్ధిదారులు ఉన్నారు.

### మూగజీవాలకు నోటి వ్యాధి టీకాలు అందజేసిన పశు వైద్యాధికారి



నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 15 జనం సాక్షి...మండలంలోని రాఘవపల్లి, అచ్చయాపల్లి గ్రామాలలో గల మూగజీవాలకు నోటి వ్యాధి టీకాలు ఇవ్వడం జరిగిందని మండల పశు వైద్యాధికారి రవిక ుమార్ తెలిపారు. అచ్చయపల్లి గ్రామంలో గేదెలకు 38,తెల్లపశువులకు 16 టీకాలు ఇవ్వగా రాఘవపల్లి గ్రామంలో గేదెలకు 14 టీకాలు వేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ రాఘవపల్లి,అచ్చయాపల్లి గ్రామాల రైతులే కాకుండా మండలంలోని అన్ని గ్రామాలో రైతులందరూ మూగజీవాలకు తప్పకుండా నోటి వ్యాధి టీకాలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి రవికుమార్ ,పశు వైద్య సిబ్బంది విజయ ,గౌస్, జయరాజ్,గంగారం మరియు రైతులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం మండల అధ్యక్షులుగా శంకర్



**మంథని, (జనంసాక్షి) :** భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కే.ఎస్.ఎస్) మంథని మండలాధ్యక్షులుగా చింతకింది శంకర్ నియమితులయ్యారు. శ్రీ గౌతమి తాపీ మేస్త్రీల సంఘం కార్యాలయంలో రామ్ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి హాజరై నూతన మండల కమిటీని నియమించారు. మండల అధ్యక్షులు చింతకింది శంకర్, ఉపాధ్యక్షులు కాల్వ కొమురయ్య, ప్రధాన కార్యదర్శి జక్కుల ధర్మేందర్, సహాయ కార్యదర్శి మాడం సుదర్శన్, కోశాధికారి తాటి శేఖర్, కార్యవర్గ సభ్యులు మెరుగు రమేష్, ప్రయాకరరావు శ్రీనివాస్, పర్వవేన రమేష్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గం నుండి ఎస్ కే షరీఫ్, ఇటిక్యాల సుధాకర్, శంకర్, తదితర నాయకులు ,కార్మికులు పాల్గొన్నారు.

## క్రీడోత్సవాలలో కాంతి హై స్కూల్ విజయ డంక



**ఆర్మూర్, అక్టోబర్ 15 ( జనంసాక్షి) :** ఆర్మూర్ మండల స్థాయి అంతర్ పాఠశాల క్రీడోత్సవాలలో పెర్కిట్ కాంతి హై స్కూల్ పాఠశాల విద్యార్థులు విజయ డంకా మోగించారు.క్రీడోత్సవాలలో మొదటి రోజు మార్చి ఫస్ట్ విభాగంలో కన్సోలేషన్ బహుమతిని,సబ్ జూనియర్ వాలీబాల్ లో మొదటి స్థానం,జూనియర్ వాలీబాల్ లో మొదటి స్థానం జూనియర్ కబడిలో మొదటి స్థానాన్ని సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా పాఠశాల వ్యవస్థాపకులు, కరస్పాండెంట్ కాంతి గంగారెడ్డి, డైరెక్టర్ శశాంక్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో వివిధ విభాగాల్లో విజయం సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించడం కాంతి హై స్కూల్ కి మరోసారి రుజువైం దన్నారు.ఈ సందర్భంగా విజయలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులందరికీ వ్యాయమ ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయని,ఉపాధ్యాయులను అభినందించారు.

## అర్హులైన ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలి

### ఎల్లారెడ్డి డిఎల్పీవో సురేందర్



నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 15 జనం సాక్షి.. .మండలంలోని తాండూరు గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి మంజూరైన ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవాలని ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ పేర్కొన్నారు.బుధవారం ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ తాండూరు గ్రామంలో పర్యటించారు.తాండూర్ గ్రామనికి 25 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకాగా 15 ఇందిరమ్మ ఇండ్లు పనులు కొనసాగుతున్నాయని ఇంకా 10 ఇందిరమ్మ ఇండ్లు పనులు చేపట్టకపోవడంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన అర్హులైన లబ్ధిదారుల ఇంటి వద్దకు ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ వెళ్లారు.వారి యొక్క కష్టసుఖాలను కనుగొని అవేర్నెస్ కల్పించారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డి డిఎల్పిఓ సురేందర్ మాట్లాడుతూ..అర్హులైన లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక్కరు నిర్మించుకోవాలని పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకాన్ని ముందుకు తేవడం చక్కటి కార్యక్రమం అన్నారు.కావున ప్రతి ఒక్కరు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను చేపట్టి లబ్ధిపొందాలన్నారు.ఈ కార్యక్రమంలోగ్రా మకార్యదర్శితిరుపతి,పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

## డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికే ఆదర్శం



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం బందనకల్ గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత దేశపు మిసైల్ మాన్, మాజీ రాష్ట్రపతి డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు చిత్రలేఖనం, వ్యాసరచన వంటి పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మాట్లాడుతూ డా. అబ్దుల్ కలాం జీవితం చరిత్ర ఆయన దేశానికి సేవలు,కృషి, భారత యువతకు ఆయన అందించిన ప్రేరణ గురించి విద్యార్థులకు వివరించారు. ఆయన చూపిన మార్గంలో నడవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## అభిప్రాయ సేకరణతోనే డీసీసీల నియామకం



**ఆర్మూర్,అక్టోబర్ 15(జనంసాక్షి):** నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడి (డిసిసి)నియామకం కోసం ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ పట్టణ,రూరల్ ఆలూరు మండల బ్లాక్ ఏ ల పార్టీ సీనియర్ నాయకుల నుండి అభిప్రాయాల సేకరణ బుధవారం జరిగింది. పరిశీలకులుగా ఏఐసిసి నుండి కర్ణాటక,ఎమ్మెల్యే రిజ్వాన్ అర్షద్ హాజరైనారు.టీపీసీసీ ఉపాధ్యక్షులు,ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్,టీపీసీసీ సెక్రెటరీ పారిజాత నర్సింహ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ ఆరేపల్లి మోహన్, డీసీసీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి,మాజి నిజామాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మార చంద్ర మోహన్ గారు,పట్టణ అధ్యక్షులు సాయి బాబా గౌడ్ గారు,మండల అధ్యక్షులు చిన్న రెడ్డి,మాజి మున్సిపల్ చైర్మన్ పండిత్ పవన్ ,అయ్యప్ప శ్రీనివాస్,డేగ పోశెట్టి,బాబా భాయ్ లు పాల్గొన్నారు.

### దోమ పోటు గురైన పొలాలను పరిశీలించిన ఏవో

నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 15 జనం సాక్షి...మండలంలోని తాండూరు గ్రామంలో దోమ పోటుకు గురైన వరి పంట పొలాలను మండల ఏవో సాయికిరణ్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఏవో సాయికిరణ్ మాట్లాడుతూ రైతులు పంట పొలాలలో దోమపోటును గమనించినట్లయితే పైమాటోజిన్ 50 శాతం డబ్లు.జి అనే మందు 0.6 గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొక్క మొదట్లో పడేటట్లు పిచికారి చేయాలని సూచించారు.మందును పిచికారి చేసేటప్పుడు పొలంలో నీరు తక్కువ ఉండేటట్లు చూసుకోవాలని మరియు పొలంలో పాయలు తీసి పిచికారు చేయాలని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త అనిల్ రెడ్డి, రైతులు నాగేశ్వర్ రెడ్డి,రమేష్, లింగం ఉన్నారు.




## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో అథ్లెటిక్స్ స్టేడియంను నిర్మించరాదు

**జమ్మికుంట, అక్టోబర్ 15 (జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలో గల ఆదర్శ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం నిర్మించాలని బుధవారం కలెక్టర్ ఆదేశాలు కళాశాల ప్రిన్సిపల్ కు పంపించారు. ఈ విషయం తెలుసుకున్న జమ్మికుంట అఖిలపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంటనే కళాశాలకు వెళ్లి ఇక్కడ అథ్లెటిక్స్ స్టేడియం నిర్మించ రాదని కళాశాల ప్రిన్సిపాల్ కి వినతి పత్రం ఇచ్చారు. అనంతరం విద్యార్థి సంఘాల నాయకులు మీడియాతో మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుంచి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం ఏదైతే ఉందో 20 ఎకరాలకు గాను ఇప్పటివరకు అది కాస్త 8 ఎకరాలకు రావడం జరిగిందన్నారు. దానిపైన పలుమార్లు జమ్మికుంట అధికారులకు, కరీంనగర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. జమ్మికుంటలో అథ్లెటిక్స్ మినీ స్టేడియం వేస్తే కనుక కళాశాలకు రోజు వాకింగ్ కానీ పరిసర ప్రాంతంలో పిల్లలు గానీ ఆడుకోవడానికి వచ్చే వారి స్వేచ్ఛకు భంగం కల్పించినట్లు అవుతుందని వారు తెలియజేశారు. ఏమైనా అభివృద్ధి చేయాలనుకుంటే కళాశాలకు సంబంధించి అభివృద్ధి చేస్తే దానికి మేము అంగీకరిస్తాము గాని ఈ అథ్లెటిక్స్ మినీ స్టేడియాన్ని నిర్మించాలనుకుంటే మాత్రం ముందుగా కబ్జాకు గురైనటువంటి ఇళ్లను కూల్చేసి కళాశాల స్థలాన్ని కళాశాలకు అప్పజెప్పిన తరువాత ఈ స్టేడియం గురించి చర్చిద్దాం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో గట్టు సాయిరాం, అమ్మ వెంకటేష్ యాదవ్, ఎండి. సజ్జద్,మాదారం రత్నాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## సహకార సంఘం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన బాపు రావు



**ముస్తాబాద్ అక్టోబర్ 15 (జనం సాక్షి):** ముస్తాబాద్ మండలం బదనకల్ గ్రామంలో పోతుగల్ సహకార సంఘం చైర్మన్ తన్నీరు బాపురావు ఆధ్వర్యంలో ప్రారంభించారు. సందర్భంగా మాట్లాడుత రైతులు సమయపాలన పాటిస్తూ సొసైటీ సిబ్బందికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోతుగల్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి రాణి నర్సింలు, పి ఎస్ సి కట్ట బాబురావు,డైరెక్టర్లు సతీష్ చందర్ రావు, లక్ష్మణరావు, బైరి శ్రీనివాస్, కార్తీక్ రెడ్డి, వెంకట్ రెడ్డి, , రైతులు సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఐపీఎస్ పాఠశాల విద్యార్థి ఎంపిక అభినందించిన కృష్ణప్రియ సంజీవ్




**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎంపికయ్యాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలుర కబడ్డీ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థి ఎం అఖిల్ కుమార్ 16 నుండి 18 తేదీలలో సంగారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. విద్యార్థి ఎంపిక పట్ల పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్ ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థిని అభినందించారు.ఈ సందర్భంగా మాటేటి కృష్ణప్రియ సంజీవ్, మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగా శారీరకంగా ఆరోగ్యకరంగా దృఢంగా తయారవుతారని, రాష్ట్రస్థాయిలో రాణించి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని, క్రీడలను ప్రోత్సహించడంలో ఐపీఎస్ పాఠశాల ముందుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యం,శివ,సతీష్,మమత పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్లకు నూతన భవనాల కోసం కృషి ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఎలిగేడు,అక్టోబర్ 15(జనంసాక్షి) :** ప్రతి గ్రామంలో ఉన్న అంగన్వాడి సెంటర్లకు ఒకే మాడల్ లో కొత్త భవనాలను నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసంలో పెద్దపల్లి నియోజకవర్గంలోని 305 అంగన్వాడి సెంటర్లకు సంబంధించి టీచర్లకు, ఆయాలకు కొత్తగా డ్రెస్ కోడ్ రెండు జతల వస్త్రాలను బుధవారం ఎమ్మెల్యే విజయ రమణారావు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన,మాట్లాడుతూ, చాలా గ్రామాల్లో అంగన్వాడి భవనాల సమస్యలు ఉన్నాయని చెప్పారు. సెంటర్లలో పిల్లలకు టీచర్లు, ఆయాలు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇంట్లో తల్లి తల్లితో సమానంగా వీరు పిల్లల పట్ల అంకితభావంతో సేవలు అందిస్తున్నారని చెప్పారు. పిల్లలకు ఒకవైపు నర్సరీ విద్యను అందిస్తూనే మరోవైపు మంచి పోషకాలతో ఉన్న పదార్థాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. గర్భిణీలకు, బాలింతలకు రెండు ఏళ్లుగా ప్రభుత్వం నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తున్నట్టు చెప్పారు. పౌష్టికాహార లోపం ఉన్న పిల్లలను సైతం 'బాలామృతం' అందిస్తూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ఆన్లైన్లో వివరాలను నమోదు చేస్తూ పూర్తి పారదర్శకంగా అంగన్వాడి సేవలను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త డ్రెస్ కోడ్ వస్త్రాలను అందించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిడిపిఓ, పాల్గొన్నారు.

## ఆదర్శంగా నిలుస్తున్న మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ ఇంటింటికి తిరిగి మంచినీటిని పరిశీలిస్తున్న కమిషనర్



**సుల్తానాబాద్,అక్టోబర్ 15 (జనంసాక్షి) :** గత పది రోజులుగా మున్సిపల్ పరిధిలో మున్సిపల్ ప్రజలకు మానేరు వాగు నుండి రావలసిన మంచి నీటికి ఇబ్బందులు ఏర్పడడంతో, ఎట్టకేలకు మానేరు బావి వద్ద గత పది రోజులుగా వాటర్ సప్లై మున్సిపల్ సిబ్బందితో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసి బుధవారం నుండి యదేచ్ఛగా మున్సిపల్ ప్రజలకు మంచినీటిని సరఫరా చేస్తున్నారు. మంచినీటి సరఫరా లో ఉన్నటువంటి లోపాలను సవరించేందుకు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ స్వయంగా ఇళ్లలోకి వెళ్లి మంచినీరు త్రాగి మరీపరి శీలించారు. ఇలా కమిషనర్ నిర్విరామంగా కృషి చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని చెప్పుకోవ డంలో అతిశయోక్తి లేదు. మంచినీటి సరఫరాయే, కాకుండా ప్రతి పనిలో నిబద్ధత చూపిస్తూ, మున్సిపల్ పరిధిలోని అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతున్నారు. ఇలాంటి కమిషనర్ సుల్తానాబాద్ కు రావడం పట్ల పలువురు మున్సిపల్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంచినీటి సరఫరాను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్

### స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందించడమే లక్ష్యం

### త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఉంటే సమాచారం ఇవ్వండి



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** సుల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీటిని అందించడానికి కృషి చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ పేర్కొన్నారు.మున్సిపల్ కొళాయిల ద్వారా సరఫరా అవుతున్న మంచినీరు ను మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ బుధవారం పరిశీలించారు. గత వారం రోజులుగా మంచినీటి సరఫరాకు ఇబ్బందులు ఎదురు కావడంతో వాటిని అధిగమించి మానేరు వాగులో బావిని పరిశీలించిన అనంతరం బాగుపరచిన మోటార్లను బావిలోకి దింపి మున్సిపల్ పరిధిలోని ప్రజలకు మానేరు వాగు త్రాగునీరు యధావిధిగా సప్లై చేపట్టడంతో నల్లాల ద్వారా ఇంటింటికి సరఫరా అవుతున్న నీరును పరిశీలి ంచారు. వాటర్ ట్యాంకులను బావి ని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ స్వచ్ఛమైన తాగునీరు ను ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్నామని బ్లీచింగ్ పౌడర్ కల్పిన నీరును సరఫరా చేపడుతున్నామని తెలిపారు. ఇంటికి 45 నిమిషాల చొప్పున మంచి నీటిని అందించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు కొళాయి ద్వారా వచ్చే నీళ్లను పొదుపుగా వినియోగించుకోవాలని త్రాగునీరు అవసరాలకు వాడుకోవాలని సూచించారు. మంచినీటి సరఫరాలో ఇబ్బందులు ఏవైనా ఎదురవుతే సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. కమిషనర్ వెంట వాటర్ సప్లై సిబ్బంది పాక మహేష్,తోపాటు పలువురు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష పదవి దళితులకు ఇవ్వండి

### వినతి పత్రం అందించిన ఉ ట్ల వరప్రసాద్



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ సంస్థ గత ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్ష పదవి దళితుడైన తనకు ఇవ్వాలని మాజీ యూత్ కాంగ్రెస్ జాతీయ కార్యదర్శి ఉట్ల వరప్రసాద్, ఏఐసిసి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపీ జయకుమార్ కు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే దళితులకు పెట్టింది పేరు అని, గత ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం శ్రమించానని తెలిపారు. తాను గత పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంటు టికెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేసిన నాకు ఎంపీ టిక్కెట్టు దక్కలేదని, కనీసం పార్టీలోనైనా ప్రాధాన్యత ఇవ్వాలని, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవిని తనకు కేటాయించాలని వినతి పత్రంలో కోరారు. కాగా వరప్రసాద్ సుశిక్షితుడైన కార్యకర్తగా, కాంగ్రెస్ పార్టీ నాయకునిగా వివిధ హోదాలలో పనిచేసి,కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఇచ్చిన ప్రతి పిలుపును అందుకొని, అప్పటి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పనిచేశాడు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న వరప్రసాద్ కు ఇప్పటివరకు కనీసం రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పదవిని ఇవ్వకపోవడం బాధాకరమని పలువురు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ పార్టీ అని దళితులందరూ కాంగ్రెస్ వైపే మొగ్గుచూపుతూ ఓటు బ్యాంకుగా మారారు. అయినా కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం రెండు సంవత్సరాలు పూర్తి చేసుకోవడం, దళితులకు ఏ ఒక్క నామినేటెడ్ పదవిని ఇవ్వకపోవడం పట్ల పలువురు కాంగ్రెస్ పార్టీలో కూడా దళితులకు న్యాయం జరుగుతలేదన్న అపోహాలు ఉన్నాయి. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీలో క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వరప్రసాద్ లాంటి దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.

## కొడుకు పట్టించుకోవడం లేదని రూ.3 కోట్ల ఆస్తిని ప్రభుత్వానికి దానం చేసిన మాజీ ఎంపీపీ

### మాయమవుతున్న బంధాలు బాంధవ్యాలు



**సుల్తానాబాద్,అక్టోబర్ 15(జనంసాక్షి) :** ఆస్తి కోసం వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని, కొడుకును చూసి సంచలన నిర్ణయం తీసుకొని ఉన్న ఆస్తిని ప్రభుత్వానికి అప్పగించి తన చిత్తశుద్ధిని నిరూపించుకున్నాడు మాజీ ఎంపీపీ. వివరాలలోకి వెళితే,హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో తన కొడుకు రంజిత్ రెడ్డి ఆస్తి లాక్కొని, ఇంటి నుండి గెంటేశాడని, తన కూతురికి కట్నం కింద ఇచ్చిన భూమిని సైతం ఆక్రమించాడని ఆవేదన వ్యక్తం చేశారు.తన సొంత ఇంటిని, తన భార్య పేరిట ఉన్న భూమిని సైతం లాక్కుని ,తనపైనే దాడి చేశాడని శ్యామ్ సుందర్ రెడ్డి కొడుకు పై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో 3 ఎకరాలను ప్రభుత్వానికి ఇవ్వాలనినిర్ణయించుకున్న శ్యాంసుందర్ రెడ్డి, చివరకు హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ను కలిసి, మూడు ఎకరాల భూమిని దానికి సంబంధించిన దస్త్రాలను అప్పగించారు.ఆ స్థలంలో చనిపోయిన తన భార్య వసంత పేరిట ఒక భవనం నిర్మించాలని, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసిన వారికి ఇది ఒక గుణపాఠం కావాలని శ్యామ్ సుందర్ రెడ్డి పేర్కొన్నారు. కాగా శ్యామ్ సుందర్ రెడ్డి తీసుకున్న నిర్ణయం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. వృద్ధ తల్లిదండ్రులను పట్టించుకోని కొడుకులు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని మేధావులు పలువురు సూచిస్తున్నారు.

## మాల్లూరులో కోకో క్రీడా పోటీలు

**నిజంసాగర్ అక్టోబర్ 15 (జనంసాక్షి)**

నిజాంసాగర్ మండలంలోని మల్లూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు పిట్లం జోనల్ కోకో పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి వై తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మాల్లూరు పాఠశాలలో పిట్లం, పెద్ద కొడప్గల్, నిజం సాగర్ మండలాల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు అండర్ 14, అండర్ 17 విద్యార్థి నీ విద్యార్థులకు పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్థాయి కోకో పోటీలకు పంపడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పాఠశాల సిబ్బంది, మల్లూరు ఉన్నత పాఠశాల సిబ్బంది టీడీ ఎన్ రాజు, జావిద్ సంతోష్ సంజీవ్ సాయిలు ధర్మేందర్ ప్రియాంక అన్నపూర్ణ రాజు లాల్ సింగ్ గ్రామస్తులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# మన చేతుల్లోనే ... మన ఆరోగ్యం

## వికుర్తి లక్ష్మీనారాయణ ప్రధానోపాధ్యాయుడు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనంసాక్షి)**

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా వేములవాడ న్యూ అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయుడు వికుర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చేతులు అపరిశుభ్రంగా ఉండటంతో అతిసార శ్వాస కోసం వ్యాధులతో ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అనేకమంది పిల్లలు చనిపోతున్నారన్నారు. 2008 లో ఐక్యరాజ్యసమితి అక్టోబర్ 15న ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవంగా ప్రకటించిందన్నారు.మన చేతులకు ఎన్నో బ్యాక్టీరియాలు, వైరస్ లకు నిలయంగా మారాయని,మనం నిత్యం ఏదో ఒక పని చేస్తూ రకరకాల వస్తువులను తాకుతుంటా మని, వాటితో పలు రకాల బ్యాక్టీరియాలు, వైరస్లు చేతివేళ్లు, ముంజేతులు,గోళ్ళలోకి, చేరుకుంటాయన్నారు. ఆహారం తీసుకునే ముందు,మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత సబ్బుతో గాని లోషన్ తో గాని చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. శుభ్రపరచుకున్న చేతులతో ఆహారం తీసుకుంటే కడుపులో ఎలాంటి క్రిములు చేరవని, ఆరోగ్యంతో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతోందని,పిల్లలకు శుభ్రత అనేది బాల్యం నుండి అలవాటు అవుతుందన్నారు. మన చేతిలో మన కంటికి కనిపించని సూక్ష్మ క్రిములు ఉంటాయని, చేతుల పరిశుభ్రత ఉద్దేశం మట్టి, సూక్ష్మజీవులు , బ్యాక్టీరియాలను తొలగించడమే నని, తుమ్మినా,దగ్గినా వెంటనే చేతులు కడుకోవాలని పిల్లలకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు చేతుల శుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనానికి ముందు విద్యార్థులకు చేతుల పరిశుభ్రతపై తెలియజేయాలని ,అందరం చేతులను శుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యంగా జీవించడంతో పాటు రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా మారుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుర్శేటి లక్ష్మీనారాయణ ,దాసరి సుజాత,అంగన్వాడి టీచర్ లిక్కిడి మంజుల,విద్యార్థులు పాల్గొన్నారు.



## పశువులకు గాలికుంటూ వ్యాధి టీకాలు

**శంకరపట్నం అక్టోబర్ 15 (జనంసాక్షి):**
మండల ప్రజలు పాడి రైతులు గాలికుంటు వ్యాధి నివారణ కోసం పశువులకు టీకాలు వేయించుకోవాలని పశువైద్యశాల డాక్టర్ మాధవరావు పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్, నల్లవెంకయ్యపల్లిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమాన్ని వెటర్నరీ డాక్టర్ మాధవరావు ప్రారంభించారు. పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించాలని ఆయన సూచించారు. ఇప్పటివరకు 147 పశువులకు టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సభ్యులు మొండయ్య, శ్రీనివాస్ పశు వైద్యశాల సిబ్బంది అజహర్ అమిర్ ఖాన్ లు పాల్గొన్నారు.

## రైతులకు పోలీసుల సూచనలు



**శంకరపట్నం అక్టోబర్ 15 (జనంసాక్షి):**
శంకరపట్నం మండలం పరిధిలోని అన్నీ గ్రామాల రైతులకు బుధవారం కేశవపట్నం ఎస్సై కే.శేఖర్ రెడ్డి పలు సూచనలు చేసారు. ఇటీవల కొన్ని గ్రామాల్లో రైతులు వరి పంటను రహదారులపై ఆరబెడుతున్నారని దీంతో అటుగా వెళ్లే వాహనదారులకు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ ప్రమాదాల్లో బాధితులు కూడా మన రైతు కుటుంబాల సభ్యులే ఉంటున్నట్టు గుర్తించారు. దీనికి నివారణగా గ్రామాల్లో ఉన్న ఖాళీ ప్రదేశాలు ధాన్యం ఆరబెట్టాలని అన్నదాతలకు విజ్ఞప్తి చేసారు. రైతు సోదరులు దేశానికి అన్నదాతలు, రైతుల కష్టాన్ని, వారి శ్రమను గౌరవిస్తూన్నట్లు పెర్కొన్నారు. రహదారులు ప్రజా వినియోగానికి చెందినవని, వాటిపై వస్తువులు లేదా పంట ధాన్యం ఆరబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగితే, అది భారతీయ న్యాయ సంహిత ప్రకారం శిక్షార్హం అవుతారని పెర్కొన్నారు. ప్రజల ప్రాణ భద్రత మన అందరి బాధ్యతగా బావించి, రహదారులను ప్రమాదరహితంగా ఉంచడంలో ప్రతి ఒక్కరి సహకారం కావలని అన్నారు.



## తెరవే ఆధ్వర్యం లో అబ్దుల్ కలాం జయంతి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం కార్యాలయం లోఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బృంద బాధ్యులు కఫోర్ శిక్షక్, శ్యాం కుమార్,రామచంద్రం ,నాగ భూషణం, గంగా ప్రసాద్, మోహన్ రాజ్,విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటి ప్రధాన కార్యదర్శిశ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిసిసి అధ్యక్షుని ఎన్నికపై నియోజకవర్గ నాయకులతో అబ్జర్వర్లు అభిప్రాయాల సేకరణ



నాగిరెడ్డిపేట్, అక్టోబర్ 15 జనం సాక్షి.. త్వరలో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుని ఎన్నిక సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండలాల ముఖ్య నాయకులతో అబ్జర్వర్లు ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన రాజుపాల్ కరోలా మరియు అశోక్ రెడ్డిలు అభిప్రాయాల సేకరణ కార్యక్రమం చేపట్టారు.దాంట్లో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కూడా ప్రత్యేక సమావేశం నిర్వహించి కామారెడ్డి డిసిసి అధ్యక్షుని ఎన్నిక గురించి అబ్జర్వర్లు అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,నాయకులు రామచంద్రారెడ్డి,సంజీవులు, వాసురెడ్డి,మురళి గౌడ్,దివిటీ కిష్టయ్య,జీవరత్నం,వజ్ర నాయక్,విఠల్ గౌడ్,నారాయణరెడ్డి,ఠాగూర్,ఇమామ్,శ్రీరామ్ గౌడ్, రవీందర్,మధు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కుంటుంబ సభ్యులు సమావేశం

### కథలాపూర్ మండల కేంద్రంలో లక్ష్మీనరసింహారావు పర్యటన

**కథలాపూర్ అక్టోబర్ 15 (జనంసాక్షి)**
కథలాపూర్ మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు తెలియజేయు ఏమనగాతేదీ 16-10-2025 గురువారం రోజు, అనగా ఈరోజు ఉదయం 11 గంటల 30నిమిషాలకు వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ మాన్య శ్రీ చల్మెడ లక్ష్మి నరసింహారావు కథలాపూర్ మండలంకు వస్తున్నారు తాంద్రయల 11.30 నిముషాలకు ,కథలపూర్, 12 గంటలకు,చింతకుంట 12.30నిముషాలకు.కార్యకర్తల కుటుంబాల్ని పరామర్శించేందుకు వస్తున్నారు కావున నాయకులు కార్యకర్తలు పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, బి ఆర్ ఎస్ శ్రేణులు,అభిమానులు హాజరు కాగలరని తెలియజేసారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్ ను పరిశీలించిన వినయ్ రెడ్డి



**ఆర్మూర్, అక్టోబర్ 15 ( జనంసాక్షి):**
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రతి మండలానికి ఒక మోడల్ హౌస్‌నిర్మాణం చేపడుతుండగా అట్టి పనులను ఆర్మూర్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మండల ఎంపీడీవో శివాజీ బుధవారం పరిశీలించారు.పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మోడల్ హౌస్ నిర్మాణ పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.పేదోడి సొంతింటి కలను నిజం చేసేందుకు షేర్ వాల్ టెక్నాలజీతో నిర్మిస్తున్న ఎస్ఎన్ఎస్ కన్స్ట్రక్షన్ ను అభినందించారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు,వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

## స్వయం ఉపాధికి తోడ్పాటు



**కమ్మర్పల్లి15అక్టోబర్(జనంసాక్షి)**
కమ్మర్పల్లి మండల కేంద్రానికి చెందిన సంపంగి మాధురికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషను బుధవారం రోజున అందజేయడం జరిగిందని లయన్స్ క్లబ్ అధ్యక్షులు లుక్క గంగాధర్ తెలిపారు.మాధురి భర్త సంపంగి బాలరాజు కొంతకాలం క్రితం మరణించడంతో కుంటుబ పెద్దదిక్కుని కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న సమయంలో స్వయం ఉపాధి కల్పించాలని సంకల్పంతో కుట్టు మిషన్ ను అందించారు. ఈ సహాయం చేసిన లయన్స్ క్లబ్ వారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# భారత ఫార్మా రంగం గ్లోబల్ స్థాయిలో మరింత బలపడాలి

### ఇండియన్ ఫార్మా సెక్టార్ సవాళ్ళు , అవకాశాలు అనే అంశంపై జరిగిన సదస్సులో పాల్గొన్న పైడి ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 15 (జనం సాక్షి)
ఇండియన్ ఫార్మా సెక్టార్: సవాళ్లు మరియు అవకాశాలు అనే అంశంపై బుధవారం నిర్వహించిన సదస్సులో పైడి ఎల్లారెడ్డి వక్తగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన భారత ఫార్మా రంగం గ్లోబల్ స్థాయిలో మరింత బలపడేందుకు నాణ్యత, సాంకేతికత, భద్రతా ప్రమాణాలు వంటి అంశాల్లో ముందడుగు వేయాలనే దిశగా ఆలోచనాత్మక సలహాలు మరియు సూచనలు అందించారు. డాక్టర్ పైడి ఎల్లారెడ్డి ఇచ్చిన ఈ విలువైన సూచనలు భారత ప్రభుత్వం స్వీకరించి, పరిశ్రమ అభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తమైంది.ఈ కార్యక్రమాన్ని అలిమియా, ఇండియన్ ఫార్మా పోస్ట్, మరియు ఇండియన్ కెమికల్ న్యూస్ సంయుక్తంగా,నిర్వహించారు.ఈ చర్చలో ఫార్మా రంగంలోని ప్రముఖులు పాల్గొన్నారు: సి హెచ్. ఎపి. రామేశ్వరరావు,డాక్టర్ పైడి ఎల్లారెడ్డి , కె.వి. రామ గోపాల్ డాక్టర్ కె. నాగయ్య,డాక్టర్ సత్యనారాయణ తిరుహరి డాక్టర్ యాదవేంద్ర శర్మ ప్రవీణ్ ప్రశాంత్ పైడి ఎల్లారెడ్డి లాంటి విజనరీ మరియు ప్రజాభిముఖ వ్యక్తులు రాజకీయ రంగంలోకి ఉంటే, మన జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుంది.

